**PRESS MONITOR**

| | |
|---|---|
| Publication | : Namaste Telangana |
| Edition | : Hyderabad |
| Date | : September 22, 2016 |

**Headline:** Brand New Water Purifiers from HSIL

## హెచ్ఎస్ఐఎల్ నుంచి సరికొత్త నీటిశుద్ధి యంత్రాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 21: నీటి శుద్ధి యంత్రాలు(వాటర్ ప్యూరిఫైర్) రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి మూన్‌బౌ పేరుతో సరికొత్త ఉత్పత్తులను హెచ్ఎస్ఐఎల్.విడుదల చేసింది. ఐదు రకాల్లో లభించనున్న ఈ యంత్రాలు రూ.12,990 నుంచి రూ.26.990 మధ్యలో లభించనున్నాయని కంపెనీ ప్రెసిడెంట్ రాకేష్ కౌల్ తెలిపారు. దేశవ్యాప్తంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో నీటి శుద్ధి యంత్రాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందన్నారు. 4 వేల కోట్ల స్థాయిలో ఉన్న ఈ మార్కెట్ ప్రతియేటా 20 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసుకుంటుందన్నారు.